# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 95 | పేజీలు : 08 | ఆదివారం | 12-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు
# పునరాలోచించుకోవాలి




- బీఆర్ఎస్‌లో చేరాలనే జీవన్ రెడ్డి నిర్ణయాన్ని తప్పుపట్టిన మహేశ్ గౌడ్
- కేసీఆర్ అవినీతిపై పోరాడిన జీవన్ రెడ్డి నిర్ణయం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య
- ఇప్పటికీ ఆయనపై తమకు గౌరవం ఉందన్న మహేశ్ గౌడ్

2

# చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

- పేదల భూములను అరాచకంగా లాక్కుంటున్నారన్న కేటీఆర్
- అధికారం ఎవరికీ శాశ్వతం కాదని వ్యాఖ్య
- ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో భూ దందాకు తెరలేపారని మండిపాటు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన



2



## ఉప కోటా కోసం
# ఢిల్లీని గడగడలాడిస్తాం

- బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత
- చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించేంత వరకు విశ్రమించేది లేదన్న కవిత
- మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలు స్థానం కల్పించకపోవడం లేదంటూ కేంద్రంపై ఫైర్
- తాను ఢిల్లీకి వెళ్లి వివిధ పార్టీల నేతలను కలుస్తానని వెల్లడి

2

## జగిత్యాలలో బీఆర్ఎస్
# భారీ బహిరంగ సభ

### జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు



2

- ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ
- ఆరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి
- కేసీఆర్ తో పనిచేయడం తన అదృష్టమన్న జీవన్ రెడ్డి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని....

## తప్పుడు ప్రచారం చేస్తే
# చె* తెగుద్ది

: మంత్రి సీతక్క ఫైర్




- అంగన్వాడీ ఫోన్ల కొనుగోలులో అవినీతి ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క
- మేడారం పనుల్లో అవినీతిపై సీబీఐ విచారణకు సిద్ధమని సవాల్
- మహిళా శిశు సంక్షేమ శాఖలో రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్
- టెండర్ ధరలకు, అసలు ధరలకు పొంతన లేదని ప్రతిపక్షాల ఆరోపణ

2

## హైడ్రా అత్యంత భారీ
# ఆపరేషన్...

- అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్...
- రూ.15 వేల కోట్ల విలువైన భూమికి రక్షణ



2

- అమీన్‌పూర్‌లో హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల సంయుక్త ఆపరేషన్
- రూ.15,000 కోట్లకు పైగా విలువైన 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- భూకబ్జాదారుడు ముఖీంకు చెందిన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌ల కూల్చివేత
- ఖాళీ స్థలానికి ఫెన్సింగ్... పేదల ఇళ్లకు ఇబ్బంది లేదని ప్రభుత్వ హామీ

## బెంగాల్ ఉత్సాహం
# గుజరాత్‌లోనూ చూడలేదు

- బెంగాల్ సభల్లోని ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదన్న ప్రధాని
- మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు ఖాయమని జోస్యం
- టీఎంసీ 15 ఏళ్ల పాలనలోని అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న మోదీ
- తొలి కేబినెట్ భేటీలోనే ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత

# ఏఎస్సైపై సస్పెన్షన్ వేటు

- పల్నాడు జిల్లాలో ఏఎస్సైపై సస్పెన్షన్ వేటు
- మాచర్ల ఏఎస్సై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు
- ప్రేమ జంటలను వీడియోలు తీసి, బెదిరించి డబ్బు వసూలు
- మహిళలు, యువతులను వేధించినట్లు ఆరోపణలు
- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్
- విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో చర్యలు




## హర్మూజ్ జలసంధిని
# క్లియర్ చేస్తున్నాం

ట్రంప్ కీలక ప్రకటన

2

- ఇరాన్‌తో యుద్ధం తర్వాత తొలిసారిగా హర్మూజ్ జలసంధిలోకి అమెరికా యుద్ధనౌకలు
- జలసంధిని క్లియర్ చేసే ప్రక్రియ ప్రారంభించామని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
- ఇరాన్‌కు సమాచారం ఇవ్వకుండానే అమెరికా నౌకల ప్రవేశం
- పాకిస్థాన్‌లో ఇరు దేశాల మధ్య మొదలైన శాంతి చర్చలు
- ప్రపంచ ముడిచమురులో ఐదో వంతు ఈ జలసంధి నుంచే రవాణా




# ప్రపంచ ఉగ్రవాద సూచీలో ప్రథమస్థానం పాకిస్థాన్‌దే!

- గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026లో పాకిస్థాన్‌కు అగ్రస్థానం
- గత ఏడాది ఉగ్రవాద దాడుల్లో 1,139 మంది మృతి
- వరుసగా ఆరో ఏడాదీ పాక్‌లో పెరిగిన ఉగ్రవాద హింస
- ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్‌లోనే అత్యధిక దాడులు
- ప్రభుత్వ వ్యూహాత్మక లోపాలే కారణమని నిపుణుల విశ్లేషణ



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద మరణాలు, దాడుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026లో పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది అక్కడ ఉగ్రవాద సంబంధిత

### జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు

# పునరాలోచించుకోవాలి

మొదటి పేజీ రువాయి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగా పార్టీని వీడటం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని సూచించారు.కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

మొదటి పేజీ రువాయి

*ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు.ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.*

# ప్రపంచ ఉగ్రవాద సూచీలో ప్రథమస్థానం పాకిస్థాన్‌దే!

మొదటి పేజీ రువాయి

ఘటనల్లో ఏకంగా 1,139 మంది ప్రాణాలు కోల్పోయినట్లు శనివారం విడుదలైన ఒక నివేదిక వెల్లడించింది.మొరాకోకు చెందిన జర్నలిస్ట్, పరిశోధకురాలు ఫాతిమా ఎల్ హాషిమి 'అమెరికన్ థింకర్' అనే ఆన్‌లైన్ మ్యాగజైన్‌లో ఈ విషయంపై విశ్లేషించారు. పాకిస్థాన్‌లో హింస ఒక సాధారణ విషయంగా మారిపోయిందని, ఇది దేశ భద్రతా వ్యవస్థ తీవ్రంగా క్షీణిస్తోందనడానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. పాక్‌లో ఉగ్రవాదం పెరగడం ఇది వరుసగా ఆరో ఏడాది అని ఆమె గుర్తుచేశారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు. 2025లో జరిగిన దాడుల్లో 74 శాతానికి పైగా, మరణాల్లో 67 శాతం ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే నమోదయ్యాయని ఫాతిమా వివరించారు. ఈ ప్రాంతాల్లో పాలన, అభివృద్ధి లేకపోవడం వల్లే అంతర్గత సంఘర్షణలకు కేంద్రంగా మారాయని ఆమె అభిప్రాయపడ్డారు.పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక వ్యూహం కేవలం సైనిక చర్యలకే పరిమితమైందని, పాలనాపరమైన సంస్కరణలు, తీవ్రవాదాన్ని నిరోధించే ఇతర చర్యలు బలహీనంగా ఉన్నాయని ఫాతిమా విమర్శించారు. కేవలం సైనిక బలంతో కాకుండా రాజకీయ స్పష్టత, సమర్థవంతమైన పాలన, పొరుగు దేశాలతో (ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌తో) సత్సంబంధాలు వంటి చర్యలు చేపడితేనే పాకిస్థాన్‌లో శాంతి నెలకొంటుందని ఆమె స్పష్టం చేశారు.

# ఏఎస్సైపై సస్పెన్షన్ వేటు

మొదటి పేజీ రువాయి

పల్నాడు జిల్లా మాచర్లలో ఓ ఏఎస్సైపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రేమ జంటలను బెదిరించి డబ్బు వసూలు చేయడంతో పాటు, మహిళలను వేధించారన్న ఆరోపణలు నిరూపితం కావడంతో ఏఎస్సై శ్రీనివాస్‌ను సస్పెండ్ చేస్తూ పోలీసు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే, మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రేమికులు, కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా శ్రీనివాస్ వ్యవహరించినట్లు తేలింది. వారి ఏకాంతాన్ని వీడియోలు తీయించి, బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడని విచారణలో వెల్లడైంది. అంతేకాకుండా, యువతులను బెదిరించి తన కోరికలు తీర్చాలంటూ ఒత్తిడి చేసి వేధింపులకు పాల్పడేవాడని కూడా తీవ్ర ఆరోపణలు వచ్చాయి.ఆయన అకృత్యాలకు సంబంధించిన కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో పోలీసు శాఖ వెంటనే స్పందించి విచారణ చేపట్టింది. విచారణలో ఆరోపణలన్నీ నిజమని తేలడంతో ఏఎస్సై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు.

### ఉప కోటా కోసం

# ఢిల్లీని గడగడలాడిస్తాం

మొదటి పేజీ రువాయి

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### బెంగాల్ ఉత్సాహం

# గుజరాత్‌లోనూ చూడలేదు

మొదటి పేజీ రువాయి

రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

**బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ**

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు.తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు.

**చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు**

అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# హర్మూజ్ జలసంధిని క్లియర్ చేస్తున్నాం

మొదటి పేజీ రువాయి

ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా అమెరికాకు చెందిన రెండు యుద్ధనౌకలు హర్మూజ్ జలసంధిలోకి ప్రవేశించాయి. ఈ కీలకమైన జలమార్గాన్ని క్లియర్ చేసే ప్రక్రియను ప్రారంభించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన ఈ ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.అమెరికా నేవీకి చెందిన గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జలసంధిని దాటినట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. అయితే, ఈ ఆపరేషన్ కోసం టెహ్రాన్ అధికారులతో ఎలాంటి సమన్వయం చేసుకోలేదని యాక్సియోస్ అనే మరో మీడియా సంస్థ తెలిపింది.ఈ అంశంపై తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ స్పందించారు. "మేము ఇప్పుడు హర్మూజ్ జలసంధిని క్లియర్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. చైనా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు ఇది మేలు చేస్తుందని, ఆ దేశాలకు ఈ పని చేసే ధైర్యం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘర్షణలో ఇరాన్ భారీగా నష్టపోతోందని ట్రంప్ అన్నారు. అయితే, ఇరాన్ సముద్రంలో అమర్చిన మైన్‌ల వల్ల ఇప్పటికీ ప్రమాదం పొంచి ఉందని అంగీకరించారు.ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించినప్పటి నుంచి ఇరాన్ ఈ కీలక జలమార్గాన్ని దాదాపుగా దిగ్బంధించింది. ప్రపంచంలోని ముడిచమురు రవాణాలో ఐదో వంతు ఈ మార్గం గుండానే జరుగుతుంది. ఇదిలా ఉంటే.. ఈ ఘర్షణకు ముగింపు పలికేందుకు ఇరు దేశాల సీనియర్ అధికారులు పాకిస్థాన్‌లో నేడు చర్చలు ప్రారంభించినట్టు ఇరాన్ మీడియా వెల్లడించింది.

# చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

మొదటి పేజీ రువాయి

బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు.ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

### తప్పుడు ప్రచారం చేస్తే

# చె* తెగుద్ది

మొదటి పేజీ రువాయి

తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు అందించిన సెల్‌ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పథకాలపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుతుంది అంటూ ఘాటుగా హెచ్చరించారు. ములుగులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.అంగన్వాడీ టీచర్ల కోసం ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని, కానీ కొందరు రూ.14 వేలకు కొన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలుంటే చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మేడారం జాతర పనుల్లోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అవసరమైతే దీనిపై సీబీఐ విచారణకైనా సిద్ధమని ప్రకటించారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు తనను ప్రలోభాలకు గురిచేయాలని చూసినా లొంగలేదని గుర్తుచేశారు. ఎన్నికల్లో తనను ఓడించడానికి వందల కోట్లు ఖర్చుపెట్టి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు.

**రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్**

మరోవైపు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఇటీవల మంత్రి సీతక్క శాఖలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పోషణ్ అభియాన్' కింద 38,130 స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుకు రూ.54.19 కోట్లతో టెండర్లు పిలిచారని తెలిపారు. టెండర్‌లో 5జీ ఫోన్లు అని పేర్కొని, 4జీ మోడల్ (శాంసంగ్ ఏ06) ఫోన్లను పంపిణీ చేశారని ఆరోపించారు. ఈ ఫోన్‌కు, ప్రభుత్వం టెండర్‌లో రూ.14,215 చెల్లించేలా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ఈ లెక్కన మొత్తం కొనుగోళ్ల విలువ రూ.24 కోట్లు మాత్రమే ఉండాల్సి ఉండగా, అదనంగా చెల్లించి సుమారు రూ.30 కోట్ల అవినీతికి పాల్పడ్డారని క్రిశాంక్ ఆరోపించారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి.

### హైడ్రా అత్యంత భారీ

# ఆపరేషన్...

మొదటి పేజీ రువాయి

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా, భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.ఏ. ముఖీం నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. ఇందులో 40 ఎకరాల్లో నిర్మించిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌తో పాటు, అతని సోదరుడు ఎం.ఏ. అజీం 2.20 ఎకరాల్లో కట్టిన 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. స్విమ్మింగ్ పూల్, పశువుల పాకలు, గుర్రాల కోసం నిర్మించిన షెడ్లను సైతం తొలగించారు. అయితే, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు మైకుల ద్వారా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ చర్యతో, ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న పాత లేఅవుట్ల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అమీన్‌పూర్ మండలం ఈలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు ఉన్న 1,263 ఎకరాల భూమి నిజాం పాలకులకు చెందినదిగా రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ తర్వాత ఇది ప్రభుత్వ భూమిగా మారింది. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 1998లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అనంతరం 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ భూమి ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది.అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముఖీం 2006లో ఇక్కడ భారీ నిర్మాణాలు చేపట్టారు. అంతేకాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధాలు కొనసాగిస్తూ ఈ భూమిలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుతూ వందల కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చట్టాలను, అధికారులను లెక్కచేయకుండా సాగిస్తున్న ముఖీం అక్రమాలకు తాజా ఆపరేషన్‌తో ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మొత్తం 1,263 ఎకరాల్లో ఇప్పటికే నిర్మాణాలు జరిగిన ప్రాంతాన్ని మినహాయించి, ఖాళీగా ఉన్న 861 ఎకరాల భూమిని పూర్తిగా తన అధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

# కొమురం భీం స్టడీ సర్కిల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆదివాసులు ప్రైవేట్ ఉద్యోగాలు సాధించే ప్రయత్నం చేయాలి**
**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కుమరం భీమ్ స్టడీ సర్కిల్ లో ఈరోజు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏకలవ్య ఫౌండేషన్ మరియు కొమురం భీం స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి తో పాటు సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలు సాధించే దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. చదువుతోపాటు నైపుణ్యాలను అలవరుచుకోవాలని తద్వారా పోటీ ప్రపంచంలో తమ కాళ్ల మీద తాము నిలబడగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు ఆత్రం సుగుణక్క



, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామెడే అనిల్, స్టడీ సర్కిల్ లో చదువుకొని ఉద్యోగాలు నిర్వహిస్తున్న ఆదివాసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**
**నిందితులపై క్రిమినల్ కేసు నమోదు**
**జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పిడిఎస్ కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత బి ఎన్ఎస్ కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.



# బడుగుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల స్వప్నాలకు నివాసం

# డోర్నకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల అద్భుత ఆరంభం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో పేదల గృహ కలలను సాకారం చేసే దిశగా మరో ముఖ్య ఘట్టం ఆవిష్కృతమైంది. శనివారం రెడ్డబోయిన సునితా నాగరాజుకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్, ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సంప్రదాయ పద్ధతుల్లో గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజకుమారి మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరాశ్రయులకు స్థిర నివాసం కల్పించడం జరుగుతోందని తెలిపారు. ప్రతి కుటుంబం సురక్షితమైన, గౌరవప్రదమైన జీవన వాతావరణంలో ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, అధ్వర్యంలో భవిష్యత్తులో మరింత మంది అర్హులకు ఇలాంటి గృహాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్, డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, ప్రముఖ స్థానిక నాయకులు మామిడి నాగరాజు, ఏపురి రమణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని లబ్ధిదారుల కుటుంబాన్ని అభినందించారు.



## 'మలయశ్రీ' అక్షర మాలకు హృదయాంజలి (పాట)



**పల్లవి**
మలయా శ్రీ గారి కలమొక కర్రెగుండ్ల
రక్తమై పారెదోయ్....!
శతగ్రంథాల భారమై గుండెలో
గుసగుసలాడెదోయ్....!
పదములే పాకులై ప్రాణం పీల్చిన
దుఃఖగాథోయ్....!
అక్షరాలే అగ్నికుండై ఆత్మను
కాల్చెదోయ్....!

**చరణం -1**
చీకటి చిట్టడవిలో చిగురుటాకులా
వణికెడు జీవుడోయ్....!
గాయాల గొంతుకలు గడ్డిపరకలై
గుచ్చెడు లోకమోయ్....!
కలలన్నీ కరిపొడి కమ్ముకొని కరిగెడి
వేళలోయ్....!
మలయా మాటలు మట్టి బొమ్మల్లా
ముక్కలై పోయెదోయ్....!

**చరణం -2**
గుండెల గర్భగుడిలో గుగ్గిలం మంటలే
మిగిలెనోయ్....!
పదబంధాలు పగుళ్ళై పాదముద్రలై
కరిగెనోయ్....!
వేదనల వేళ్లతో వాక్యాలు
వాలిపడెదోయ్....!
నవ్వులన్నీ నలిగిపోని నిశ్శబ్దాలై
నిలిచెనోయ్....!

**చరణం- 3**
బండరాళ్ల బాధలే బరువై బతుకును
నలిపెనోయ్....!
అక్షరాల అట్టడుగున ఆర్తనాదం
అల్లుకొనెనోయ్....!
కాలమే కత్తిలై కాగితాలపై
కోసెనోయ్....!
మలయా గుండెగీతం మరిగిపోని మంటై
మిగిలెనోయ్....!

**చరణం - 4**
చివరి చుక్క కన్నీరు చరిత్ర
గడియారంలో జారెనోయ్....!
పుటల పూదోటలో పూలన్నీ పూయక
ముందే ఊడెనోయ్....!
శతాధిక గ్రంథకర్త శ్వాసలే శిలాఫలకమై
నిలిచెనోయ్....!
మలయా శ్రీ గాథ గాలిలో గులకరాళ్లా
గుసగుసలాడెనోయ్.....!




## బావిలో పడి ఇద్దరు బాలికల మృతి.!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, మహబూబాబాద్ ప్రతినిధి:**
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి చెందిన సంఘటన శనివారం గూడూరు మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. గూడూరు మండలంలోని మట్టెవాడ గ్రామ శివారు నేలవంచ గ్రామానికి చెందిన పెనుక కవిత రవికుమార్ దంపతుల కుమార్తె పెనుక చైత్ర (9) కత్తుల శ్రీజ (9) తండ్రి అశోక్ అను విద్యార్థులు ప్రమాదవశాత్తు బావి లో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎంతసేపటికి విద్యార్థినిలు ఇంటికి రాకపోవడంతో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా బావిలో పడి మృతి చెందినట్లు గుర్తించారు. ప్రమాదవశాత్తు బావిలో పడ్డారా లేదా ఈతకు వెళ్లి నీటిలో మునిగి మరణించారా అనే వివరాలు తెలియవలసి ఉంది.

# ఘనంగా జర్నలిస్ట్ రత్నం జన్మదిన వేడుకలు.....!

**- శాలువ పూలమాలతో సత్కరించిన కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ జడ్పీటీసీ రాందాస్**



జహిరాబాద్ ఏప్రిల్ 11 హైదరాబాద్ పల్స్ న్యూస్ :
దీక్షసాక్షి దినపత్రికి సిఈఓ రత్నం జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన కార్యక్రమం కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, కోహిర్ తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్, నాయకులు భాస్కర్,గుంజేటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న రత్నం కు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ కోహిర్ తాజా మాజీ జడ్పీటీసీ జి. రాందాస్,సర్పంచ్ దేశెట్టి పాటిల్, నాయకులు భాస్కర్ శాలువాకప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం అనేది ప్రజాస్వామ్యంలో నలగవ స్తంభం అని, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు రాస్తు మంచి పేరును సంపాదించుకోవలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు యిర్మీయా, నాయకులు కవేలి కృష్ణ,ముర్జల్, మొయిస్, రాజు ఇక్బాల్, రాజు అనిల్, ప్రశాంత్,జర్నలిస్ట్ నవీన్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్ స్వామి, మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ నవీద్, మొహమ్మద్ ఇమ్రాన్, శ్రీకర్ మడివల్, జర్నలిస్టులు తయ్యాబ్ అలీ, మ్యాతారి తుల్జరం, అబ్దుల్లా సిద్ధిఖి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

## కావడిగుండ్లలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు




**అశ్వారావుపేట, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11:** పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శనివారం కావడిగుండ్ల సెంటర్‌లో సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు మంచినీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూవి వేసవి తాపం దృష్ట్యా ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడకుండా నిత్యం మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కణితి జగ్గయ్య, మడకం రాజులు, కంగాల గంగరాజు తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి వేడుకలు : సమానత్వం కోసం కృషి చేయాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, ప్రతినిధి:** మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అపారమని, మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డా. శ్రీహరి, కౌన్సిలర్లు లాడే మల్లేశం, మనీలా, నవీన్, జలేందర్, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రవణ్ రెడ్డి, అజీమ్, చింటూ, దిలీప్, ప్రదీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో ఔషధ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఔషధ నియంత్రణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని ఆధ్వర్యంలో ఫార్మాసిస్టులు, మెడికల్ షాప్ యజమానులతో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సీతారాం, భాస్కర్, ఇతర అధికారులు పాల్గొని నిషేధిత డ్రగ్స్, గంజాయి, కల్తీ పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని సూచించారు. అనంతరం నార్కోటిక్స్ విక్రయం చేయబోమని ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ నియంత్రణపై నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, కెమిస్ట్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంజనేయ లెవన్ ఘన విజయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం వేపలగడ్డ గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆంజనేయ లెవన్ అంజనాపురం జట్టు మరియు రోకో లెవన్ వేపలగడ్డ జట్లు తలపడగా, ఉత్కంఠభరిత పోరు చివరికి ఆంజనేయ లెవన్ విజయంతో ముగిసింది. టాస్ గెలిచిన ఆంజనేయ లెవన్ ఫీల్డింగ్ ఎంచుకోగా, ముందుగా బ్యాటింగ్ చేసిన రోకో లెవన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 62 పరుగులు సాధించింది. చిన్న లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఆంజనేయ లెవన్ జట్టు క్రమబద్ధమైన ఆటతో కేవలం 8.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన భూక్యా చిట్టి 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచి జట్టును విజయపథంలో నడిపించాడు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు కూడా అందుకున్నారు. ఈ విజేతలకు వేపలగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు మాజీ జడ్పీటీసీ సభ్యులు అయిన బట్ట విజయ్ గాంధీ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం కార్యక్రమానికి మరింత ఘనతను తీసుకొచ్చింది. మాజీ జడ్పీటీసీ విజయ్ గాంధీ విజేతలకు అభినందనలు – పరాజితులకు ప్రోత్సాహం ఆంజనేయ లెవన్ జట్టు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణతో విజయం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది. అదే విధంగా రోకో లెవన్ జట్టు కూడా తమ శక్తి మేరకు పోరాడి మంచి ప్రదర్శన కనబరిచింది. గెలుపు–ఓటములు ఆటలో భాగమేనని గుర్తించి, మరింత పట్టుదలతో ముందుకు సాగాలని వారికి శుభాకాంక్షలు. ఈ తరహా గ్రామీణ క్రీడా పోటీలు యువతలో ప్రతిభను వెలికితీస్తూ, ఐక్యతను పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతున్నాయి. ఆటలో గెలుపు ముఖ్యమే... కానీ క్రీడాస్ఫూర్తి మరింత ముఖ్యమైంది.

## గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన

# వైద్య సేవలు అందించడం గర్వకారణం : జిల్లా కలెక్టర్ అంకిత్


### సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు. ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు. జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య.!





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మణుగూరు క్రాస్ రోడ్ సందేళ్ల రామాపురం వద్ద నూనె వినయ్ కుమార్ కూల్ డ్రింక్స్ లో పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. నూనె వినయ్ కుమార్ పాల్వంచ మండలం దంతల బోరు గ్రామంగా గుర్తించడం జరిగినది. నూనె వినయ్ కుమార్ దంతలబోరు గ్రామం నుండి వచ్చి సారపాక గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో మనస్థాపన చెందిన నూనె వినయ్ కుమార్ శనివారం తెల్లవారుజామున సందెల రామపురం వద్ద ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చునని అటుగా వెళుతున్న కొందరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించరు. విషయం తెలుసుకున్న అదనపు ఎస్సై నాగబిక్షం ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తూ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


# మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 11 ఏప్రిల్ 2026) రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిఎం ఎం. శాలేం రాజు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు, విద్యా విస్తరణకు చేసిన సేవలు అపారమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పూలే సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజు ఎస్‌ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి , ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు , అదనపు మేనేజర్ బి. అనంత రామయ్య బిసి ఌ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్. షకినాల సమ్మయ్య వి. మల్లికార్జున రావు (బ్రాంచ్ సెక్రటరీ, ఏఐటీయూసీ), ఎం.డి. రజాక్ వైస్ (ప్రెసిడెంట్, ఇంట్యూసీ), ఎ. ఉపేందర్ బాబు జనరల్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు. అధికారులు, బిసి ఌ ఓబిసి సంఘాల సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే కి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని నాయకులు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.నాటి సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న మహానుభావుడు పూలే అని కొనియాడారు. "విద్య అనేది కొందరి సొత్తు కాదు... ప్రతి ఒక్కరి హక్కు" అనే భావజాలాన్ని సమాజానికి చాటిచెప్పిన దార్శనికుడు అని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది స్త్రీ విద్యకు బలమైన పునాదులు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. సమాజంలో సమూల మార్పుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని నాయకులు వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే దిశగా శాస్త్రీయంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, 13వ వార్డు కౌన్సిలర్ సువర్ణ హరికృష్ణ, మైనార్టీ నాయకులు ఖాసిం, ఫరీద్, పాషా, శ్రీను రామకృష్ణ, ఏపూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ వీరబాబుకి ఎమ్మెల్యే సత్కారం

## వీరబాబు సేవలు మరువలేనివి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** సాధారణ బదిలిల్లో భాగంగా, బదిలీ పై ఖమ్మం వెళ్తున్న భద్రాచలం అబ్కారీ శాఖ కానిస్టేబుల్ వీరబాబుకి శనివారం, తహసిల్దార్ కార్యాలయంలో శాలువ కప్పి సత్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. కానిస్టేబుల్ వీరబాబు మండలంలో గత 8 సంవత్సరాలుగా పని చేసిన విధానం పై, తన నిలువెత్తు నిజాయితీ పై స్థానిక నాయకులు ఎమ్మెల్యే కు వివరించారు. దీంతో కానిస్టేబుల్ వీరబాబు ను అభినందించి, మీ సేవలు ప్రతి మండలంలో ఈ విధంగానే కొనసాలని, ప్రమోషన్లతో మంచి స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో జమాలా రెడ్డి, ఉపసర్పంచ్ గుండె వెంకన్న,12 వార్డు సభ్యులు భజన నాగం, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే ఘనంగా జయంతి వేడుకలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణం జగదేవపూర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా విగ్రహలకు పూలమాలవేసి వారికి ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బండారు శ్రీకాంత్ రావు కృషితో సాగునీరు విడుదల

## కృతజ్ఞతలు తెలిపిన ఆయా గ్రామాల రైతులు





**హైదరాబాద్ పల్స్ న్యూస్,** వర్గల్, ఏప్రిల్ 11: వర్గల్ మండలంలోని వర్గల్, గుంటిపల్లి, శాకారం, గిర్మాపూర్, వేలూరు, నాచారం, మాదారం, అంబర్పేట్, దండుపల్లి, అనంతగిరిపల్లి, సీతారాంపల్లి రైతులు సాగుచేసిన వరి పంటకు నీరు అందక ఎండిపోతున్న తరుణంలో రైతులు ఈ విషయాన్ని వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అట్లా సందీప్ రెడ్డి తెలుపగా రైతుల సమస్యను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు శుక్రవారం తెలుపగా వెంటనే స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతుల సమక్షంలో ఇరిగేషన్ ఎఈ మురళీధర్ రెడ్డి శనివారం సంగారెడ్డి కాలువ ద్వారా హల్దీవగులోకి 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అట్ల సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించిన రైతు కష్టాలు తెలిసిన రైతు బాంధవుడు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుకు ఆయా గ్రామాల రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం బోర్డు మెంబర్ కూచారం సంతోష్ పంతులు, తీగుల్ మాజీ సర్పంచ్ కప్పరభానుప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, బూర్మెడ్డి హనుమంత్ రెడ్డి, భాస్కర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం

## పూలే కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11 :** మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం లేక మొక్కజొన్న రైతుల ఆవేదన - దళారుల దోపిడీతో నష్టాలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం ఉప్పరిగూడెం గ్రామంలో మొక్కజొన్న రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఐకేపీ ద్వారా క్వింటాకు రూ.2300 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, గ్రామంలో కొనుగోలు కేంద్రం లేక రైతులు ఆ ధరకు పంట విక్రయించలేకపోతున్నారు. పంటను అమ్మేందుకు సరైన సదుపాయం లేకపోవడంతో రైతులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని ఉపయోగించుకుంటున్న మధ్యవర్తులు తక్కువ ధరలకు మొక్కజొన్న కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ స్పందిస్తూ, ప్రభుత్వం రైతుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, వాటి ప్రయోజనం గ్రామ స్థాయికి చేరడం లేదని తెలిపారు. సీరోల్ మండలంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతున్నందున, ఉప్పరిగూడెంలోనే ఐకేపీ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక రైతులు కూడా అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మద్దతు ధరకు పంట కొనుగోలు జరిగేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతుల కష్టానికి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల దీక్షకు సంపూర్ణ మద్దతు

## - బుసిరెడ్డి శంకర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహార దీక్షకు మద్దతు గా భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు,గాంధీ పథం అధ్యక్షులు, ఐటీసీ కాంట్రాక్టర్ బుసిరెడ్డి శంకర్ రెడ్డి దీక్ష శిబిరం వద్దకు వచ్చి ఈ రోజు దీక్ష లో వున్న వారికి నిమ్మ రసం ఇచ్చి ఈ రోజు దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు 13 వేతన ఒప్పందాలలో ఎంప్లాయిస్ యూనియన్ వారు తీరని నష్టం చేసుకుంటూ వచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరగాలి అంటే ముందు గా కాంట్రాక్ట్ కార్మికుల లో యూనిటీ రావాలి అలా యూనిటీ లేని పక్షం లో ఈ 14 వ వేతన ఒప్పందం లో కూడా అన్యాయం జరుగుతుంది కాంట్రాక్ట్ కార్మికులు అందరూ కలిసి ఒక్క తాటిమీదకు వస్తె తప్ప న్యాయం జరగదు అని తెలియచేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు తమ పూర్తి మద్దతు ఎల్లపుడూ ఉంటుందని తెలియచేశారు కాంట్రాక్ట్ కార్మికుల కోసం ఏ విధమైన నిరసనలకు అయినా ముందుడి కార్మికుల పక్షాన ఉంటాను అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి షేక్ యాకుబ్ పాషా, వెంకట్ రెడ్డి, బల్లం నాగయ్య , శేషమ్మ, జేఏసీ సభ్యులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్)ఎన్.డి.ఆర్. అధ్వర్యంలో కామ్రేడ్ పైలా వాసుధేవరావుకి ఘననివాళి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పైలా వాసుధేవరావ్ 16వ వర్ధంతి పార్టీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఎ.రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కె.చంద్రయ్య కామ్రేడ్ పైలా వాసుదేవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ వర్ధంతిని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వి.బాలమల్లేష్ మాట్లాడుతూ శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట యోధుడు 78 ఏళ్ల వయసులో 42 ఏళ్ళు అజ్ఞాత జీవితం గడిపి ఆమరుడయ్యాడని తెలిపారు, ప్రభుత్వ సర్వేయర్ గా, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్న క్రమంలో కూలీ నాలి పేదలు పడుతున్న కష్టాలను తీర్చడానికి దున్నేవానికి భూమి దక్కాలని రైతంగా పోరాటానికి నాయకత్వం వహించారని అన్నారు. ఈ దేశంలో దున్నేవానికి భూమి దక్కిన రోజే కామ్రేడ్ పైలా వాసుదేవరావుకు అర్పించె నివాళి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పి.అంజయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పి.వరలక్ష్మి, పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు పి.రవి, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు కే.రాజయ్య, కోశాధికారి బీ.మల్లయ్య, పివైఎల్ రాష్ట్ర నాయకులు పి.నాగరాజు,




పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి పి.సరిత పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు టీ.శ్రవణ్, పార్టీ ప్రజా సంఘాలు నాయకులు పి.సాయిలు, జె.అంజయ్య, పి.నాగరాజు, పి.సునీల్, కే.సునీత, పి.జయమ్మ, ఏ.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ లో హైడ్రా భారీ యాక్షన్

**అమీన్ పూర్ లో పెద్ద ఎత్తున కూల్చివేతలు**
**హైకోర్టు న్యాయవాది ముఖీమ్ ఫామ్ హౌస్ నేలమట్టం**
**ముఖీమ్ తమ్ముడి ఆరు అంతస్తుల భవనం ఖతం**
**అక్రమన గురైన 860ఎకరాల ప్రభుత్వ ఇనం భూమి స్వాధీనం**
**ఈ భూముల విలువ ఏకంగా 15 వేల కోట్ల పై మాటే**
**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ప్రజలు..**
**ముఖీమ్ దిష్టిబొమ్మ దహనం**



**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11 :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపుర్ గ్రామం లో హైడ్రా అధికారులు భారీ స్థాయిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించారు.మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే కొంతభాగంలో నివాసాలు ఏర్పాటవగా, వాటి జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న సుమారు 860 ఎకరాల భూమిని రక్షించడంపై అధికారులు దృష్టి సారించారు. ఈ భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా.కోర్టు స్టే ఆర్డర్‌లు, యథాతథ స్థితి ఆదేశాలు 1998 నుంచే ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల అక్రమ నిర్మాణాలు కొనసాగినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అలాగే, అనుమతులు లేకుండా ముఖీమ్ సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా తొలగించారు. ఈ భవనంలో ఎవరూ నివాసం ఉండకపోయినా కొంతమందిని అద్దెలకు ఉంచి నివాసాలు ఉన్నట్లు చూపించే ప్రయత్నం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి అనంతరం కూల్చివేత చేపట్టారు. ఐలాపురం తండా ,గ్రామంలోని పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**స్థానిక ప్రజల నుంచి హర్షం**

హైడ్రా చేపట్టిన ఈ చర్యలకు స్థానిక గ్రామాల నుంచి అనూహ్య మద్దతు లభించింది. కబ్జాకు గురవుతున్న తమ గ్రామ భూములను కాపాడాలని చాలా కాలంగా కోరుతున్న ప్రజలు, హైడ్రా రాకతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు రక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. గ్రామంలో యువకులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

**హైడ్రా హడావిడి.. 2 గంటల్లో ఇళ్లు ఖాళీ చేయండి..!**

**ఐలాపూర్‌లో నివాసితుల కన్నీళ్లు**

మీన్‌పూర్ పరిధిలోని ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన కూల్చివేతల చర్యలు ఉద్రిక్తతకు , నివాసితుల కన్నీళ్లకు దారితీశాయి. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతున్న హైడ్రా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయించే ప్రక్రియను శనివారం చేపట్టింది. క్రమంలో కేవలం రెండు గంటల సమయం మాత్రమే కేటాయించడంతో అక్కడ నివసిస్తున్న అద్దెదారులు తీవ్ర ఇ బ్బ ం ద ు ల క ు గురవుతున్నారు. అధికారుల ఆదేశాలతో తమ సామాన్లు సర్దుకోవడానికి నివాసితులు ఎ ్ చ ట ా ఎ ్ చ ట ి న ప్రయత్నించినప్పటికీ, అత్యల్ప సమయం ఉండటంతో వారు సతమతమవుతున్నాము.

కూల్చివేతకు ముందే అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించడంతో అపార్ట్‌మెంట్‌లోని లిఫ్టులు నిలిచిపోయాయి. దీనివల్ల 5వ అంతస్తులో నివసిస్తున్న వారు సోఫాలు, బెడ్ కాట్లు, వాషింగ్ మిషన్లు వంటి బరువైన వస్తువులను మెట్ల ద్వారా మోసుకురావాల్సి వస్తోంది. ఫ్రిడ్జ్, ఏసీ, టీవీ వంటి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఈ తరలింపులో పాడైపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అకస్మాత్తుగా ఖాళీ చేయాల్సి రావడంతో ప్యాకర్స్ అండ్ మూవర్స్ కూడా దొరకడం లేదని, ఒకవేళ దొరికినా విపరీతమైన డిమాండ్ కారణంగా భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని నివాసితులు వాపోతున్నారు.ముందస్తు సమాచారం ఏమీ లేకుండానే నేరుగా వచ్చి ఖాళీ చేయాలని చెప్పడం వల్ల తాము ఆర్థికంగా, మానసికగా తీవ్రంగా నష్టపోతున్నామని అద్దెదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కఠిన చర్యల వల్ల అక్రమంగా నిర్మించిన బిల్డర్ల కంటే, నమ్ముకుని నివసిస్తున్న సామాన్యులే బలి అవుతున్నారని వారు కన్నీరుమున్నీరవుతున్నారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత ఆహ్వానించదగ్గదే అయినా, నివాసితులకు కనీస సమయం ఇవ్వకపోవడంపై ఆందోళన చెందుతున్నారు



**కమిషనర్ రంగనాథ్ వివరణ- 20 ఏళ్లుగా ముఖీమ్ భూదందా:**

**ఐలాపూర్ లో హైడ్రా కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ:**

ఐలాపూర్ లో భూములపై 1998లో హైకోర్టు స్టేటస్ కో ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ ఫాంహౌస్ నిర్మించుకున్నాడని రంగనాథ్ వెల్లడించారు. ఫాంహౌస్ కేంద్రంగా ముఖీమ్ ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడని రంగనాథ్ సూచించారు. 2006లో నిర్మించిన ఫాంహౌస్ ఇప్పుడు 40 ఎకరాలకు విస్తరించాడని వివరించారు. 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందా చేస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విక్రయించి కోట్లు సొమ్ము చేసుకున్నారని తెలిపారు. ముఖీమ్ 100 గజాలకు రూ. 10 లక్షల చొప్పున పేదలకు విక్రయించినట్లు రంగానాథ్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ ముఖీమ్ భూ ఆక్రమణలకు పాల్పడ్డాడని తెలిపారు. ఐలాపూర్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రా కూల్చివేతలపై తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## మంత్రుల చేతుల మీదుగా చొలన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న ప్రసాద్ ముదిరాజ్






**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** నిరుపేద కుటుంబం నుండి గవర్నమెంట్ జాబ్ సాధించాలి అని చదివే ఆసక్తి ఉన్న అభ్యర్థులకు వాట్సాప్ మాధ్యమం ద్వారా స్టేట్, సెంట్రల్ పోలీసు నియామకాల గురించి, జాబ్ ఓరియెంటెడ్ పీడీఎఫ్ లు, ఉచితంగా కవాతు శిక్షణ, బుక్స్, ఆన్లైన్ క్లాసెస్ చెపుతూ ఇప్పటివరకు 175 మందికి కేంద్ర బలగాలలో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్, జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్ సేవలను గుర్తించిన చొలన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును రోడ్డు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మత్స్య శాఖ, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్, ట్రిజరర్ దేమి రాజారెడ్డి పాల్గొన్నారు


## టెంపుల్ విలేజ్ కొలనుపాకను నామకరణం చేయాలి : దేవరకొండ బాలరాజు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో భారతదేశంలో ఎక్కడ లేనటువంటి 18 కులాలకు 18 మఠాలు, వీరశైవం, జైన మతం, వైష్ణవ మతం, వెలిసి ఉన్న గ్రామాన్ని టెంపుల్ విలేజ్ కొలనుపాక నామకరణం చేయాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు దేవరకొండ బాలరాజు ప్రభుత్వాన్ని కోరారు. 18 మఠాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. ప్రభుత్వమే 18 మఠాల అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. గతంలో ఈ విషయాన్ని

## పాలిటెక్నిక్ అభ్యర్థులకు యులైక్ కోచింగ్ సెంటర్ ప్రత్యేక నమూనా పరీక్ష - ఉచిత కోచింగ్ అవకాశాలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** ఖమ్మం పట్టణంలో విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం అందిస్తున్న యులైక్ కోచింగ్ సెంటర్ మరోసారి ప్రత్యేక కార్యక్రమంతో ముందుకొచ్చింది. ఈ నెల 15వ తేదీన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం నమూనా పరీక్షను ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మంద రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో నిర్వహించే ఈ పరీక్షకు ఇటీవల 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం రూపొందించిన ప్రశ్నాపత్రంతో పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులకు నిజమైన పరీక్ష అనుభవాన్ని కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా యులైక్ కోచింగ్ సెంటర్ ప్రోత్సాహకాలు కూడా ప్రకటించింది. ఈ నమూనా పరీక్షలో మొదటి మరియు రెండవ ర్యాంకులు సాధించిన వారికి ఉచిత కోచింగ్‌తో పాటు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. నాణ్యమైన బోధన, ఫలితాలపై ప్రత్యేక దృష్టి, విద్యార్థుల భవిష్యత్తుపై నిబద్ధతతో ముందుకు సాగుతున్న యులైక్ కోచింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు.మరిన్ని వివరాల కోసం ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలో కమల మెడికల్స్ పై అంతస్తులోని యులైక్ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించవచ్చని, లేదా 9440526703 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని నిర్వాహకులు మంద రామారావు పేర్కొన్నారు.



## షాద్‌నగర్ లో భారీష్ పూజల పేరిట దోపిడీ.. ఏపీ వ్యక్తి నుంచి రూ.10 లక్షలు కొట్టేసిన గ్యాంగ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, షాద్‌నగర్ :** భారీష్ పూజల పేరిట అమాయక ప్రజలను ఉచ్చులోకి లాగి నిలువు దోపిడీ చేసే ఒక ముఠా గుట్టు రట్టు చేశారు షాద్ నగర్ పోలీసులు. డబ్బు ఇస్తే పూజ చేసి అదనంగా మరింత డబ్బు ఇస్తామని చెప్పి ఆశ చూపి మోసం చేశారు దుండగులు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఇటీవల జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ తెలిపిన వివారాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన మక్బూల్ భాష అనే వ్యక్తి దొంగ స్వాముల చేతిలో మోసపోయాడు. మక్బూల్ కు అతని మిత్రుడైన కృష్ణ ద్వారా హైదరాబాదుకు చెందిన కోటేశ్వరరావు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. పది లక్షల రూపాయలతో షాద్ నగర్ కు వస్తే 30 లక్షల రూపాయలు ఇప్పిస్తామని నమ్మించాడు. ఎలా వస్తాయి అని ప్రశ్నిస్తే... గురుస్వాములు తమకు వచ్చే డబ్బులను మూడింతలు చేసి ఇస్తారని చెప్పాడు.డబ్బులు అప్పనంగా, అదనంగా వస్తాయని గుడ్డిగా నమ్మిన మక్బుల్ భాష ఏప్రిల్ 2న 9 లక్షల రూపాయల బ్యాగుతో షాద్ నగర్ బస్టాండ్ దగ్గర దిగి సదరు వ్యక్తులకు ఫోన్ చేశారు. అక్కడికి చేరుకున్న రామ్మోహన్, వేణు అనే వ్యక్తులు అతడిని కారులో పారడైస్ కాలనీకి తీసుకువెళ్లారు. వాళ్లు పెట్టిన లొకేషన్ వద్దకు చేరుకోగానే అక్కడికి బ్రహ్మయ్య అలియాస్ అన్నా రెడ్డి, రవి అలియాస్ మధు అనే వ్యక్తులు వచ్చారు. అంతలోనే అక్కడికి ముసుగులో వచ్చిన నలుగురు వ్యక్తులు మక్బూల్ భాషాను బెదిరించి అతని బ్యాగును లాక్కొని పారిపోయారు.పూజల పేరుతో మోసం చేశారని.. 9 లక్షల రూపాయలు కోల్పోయానని బాధితుడు షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ ప్రారంభించిన పోలీసులు సీసీ కెమెరాల ద్వారా నిందితులను గుర్తించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న బ్రహ్మయ్య, మహేష్ లను అదుపులోకి తీసుకొని ప్రశ్నించడంతో అసలు విషయాలు తెలుగులోకి వచ్చాయి. మధు అనే వ్యక్తి నలుగురితో కలిసి ముఠాగా ఏర్పడి భారీష్ పూజల పేరుతో జనాలను మోసం చేస్తున్నట్లు విచారణలో తేలింది. పూజల పేరిట అమాయక జనాలను నమ్మించి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటాడని వెల్లడించారు. నిందితులు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. నిందితుల నుంచి ఆరు లక్షలతో పాటు ఒక స్కోడా కారు, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.



# మల్లారెడ్డిపల్లి లో ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

## 50,000 రూపాయలు విరాళం అందజేసిన సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, సిద్దిపేట జిల్లా :**
వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు శుక్రవారం హోమం, జలాధివాసం, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి, మాట్లాడుతూ అందరికీ హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, హనుమాన్ ఆలయ నిర్మాణానికి స్వామివారి పునః ప్రతిష్ట మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ప్రజలు సహకరించాలని కోరుతూ రాబోయే రోజుల్లో గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలను, అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు. ఆదివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు, అనంతరం పురోహితులు రాయవరం రవీంద్ర శర్మ, గురుస్వామి అంజా గౌడ్, మాట్లాడుతూ హనుమాన్ దేవాలయం నిర్మాణం, స్వామివారి పునః ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా



జరుగుతున్నాయని, గ్రామ సర్పంచ్ (50, 000), యాభై వేల రూపాయలు విరాళం అందజేశారు అని, అలాగే గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి, ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే చాలామంది ఆలయ నిర్మాణానికి, స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చొరబాటుదారులు తమ లగేజ్‌ని సర్దుకోవాలి..

## బెంగాల్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కలకత్తా :**
ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో కమలం పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి టీఎంసీ నేతల్లో భయంపుట్టిందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ప్రధాని విమర్శించారు.పూర్బాబర్ధమాన్ జిల్లాలోని కత్వాలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే సిటిజన్‌షిప్ అమెండ్మెంట్ యాక్ట్ కింద పౌరసత్వం ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర శరణార్థ కుటుంబాలు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. దేశ రాజ్యాంగం వారి రక్షణగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సీఏఏ చట్టాన్ని అమలు చేయడం ద్వారా శరణార్థులకు పౌరసత్వం కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అయితే ఈ అంశంపై తృణమూల్ కాంగ్రెస్ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు.అదే సమయంలో అక్రమ చొరబాటుదారుల అంశంపై కూడా ప్రధాని మాట్లాడారు. చొరబాటుదారులు తమ సామాన్లు సర్దుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చొరబాటుదారులు బెంగాల్ విడిచి వెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. వారికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని ప్రధాని హెచ్చరించారు. గత 15



ఏళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న మమతా సర్కార్ ప్రజలకు భయమే మిగిల్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇదిలా ఉండగా, 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీకి ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగనుంది. అదే రోజు ఫలితాలు కూడా వెల్లడించనున్నారు.

## సమానత్వ సమాజానికి పునాదులు వేసిన

# మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

### – నల్ల చంద్ర స్వామి మాదిగ (ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు)

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ... అణగారిన వర్గాల హక్కులను వెలికి తీసి, సమానత్వ సమాజానికి పునాదులు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని భారతదేశంలో సామాజిక సంస్కరణల ఉద్యమానికి మార్గదర్శకుడైన జ్యోతిరావు పూలే, కులవ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తి, శూద్రులు, దళితులు మరియు మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడారు అని అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నూతన దారులు తీశారు అని అన్నారు.అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు సమానత్వం, న్యాయం అనే విలువలను బలంగా ప్రచారం చేసింది. ఆయన రచనలు, ఆలోచనలు ఇప్పటికీ మనకు స్ఫూర్తిదాయకం అని చెప్పారు. ఈ మహనీయుని జయంతి సందర్భంగా, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, న్యాయం, మానవత్వం విలువలను పాటిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి



శ్రీశైలం కురుమ, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, సుంకిశాల రాములు మాదిగ, గడ్డం వీర స్వామి గౌడ్, మందుల శ్రీధర్ మాదిగ, వేముల వెంకటేష్ మాదిగ, కానుకుంట్ల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14న, అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో పాల్గొని అంబేద్కర్ ను గౌరవిస్తూ అతని పేరున పంచ తీర్థాలని ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించడం జరిగిందని, ఈ విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ మందబుద్ధిని ఎండగట్టాలని దాసరి మల్లేష్ తెలిపారు. విగ్రహం శుభ్రపరచి ఘనంగా జయంతి నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, కాసోజు సంపత్, బొంగొని



నర్సిములు, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శెంకర్, చాపురం శ్రీశైలం, గొడగు గణేష్, సోమసాని చెంద్రమోహన్, పొన్న కృష్ణ, బల్ల కృష్ణ, ఎండీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# డబ్బా గ్రామంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డబ్బా ఎక్స్‌రోడ్, బారెగుడ 6వ, 7వ వార్డుల్లో జెండాలు ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాలి సంఘం నాయకులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మాలి సంఘం మండల అధ్యక్షుడు నికొడే సందీప్‌ను శాలువాతో సన్మానించారు. బారెగుడ నుంచి డబ్బా ఎక్స్‌రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా మహిళలు, యువకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్య, సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్‌లో వయోజన విద్య ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు





**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ నెగెవ్ అగాపే చర్చ్‌లో "లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్" ఆధ్వర్యంలో నిర్వహించిన వయోజన విద్య ఉపాధ్యాయుల నాలుగు రోజుల శిక్షణ శనివారం ముగిసింది.ముగింపు కార్యక్రమంలో సీఐ బాలాజీ వరప్రసాద్ పాల్గొని శిక్షణ పొందిన 20 మంది ఉపాధ్యాయులకు వైట్‌బోర్డులు, పలకలు, పెన్సిల్స్, రిజిస్టర్లు, సిలబస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల నారాయణ, బి.జయరాజు, కాశీపేట స్వామిదాస్, లింగయ్య, జాన్, అశోక్, శకుంతల, అరుణ్ కుమార్, రిచర్డ్, సుధాకర్, శీల, శారద తదితరులు పాల్గొన్నారు.

# నమిల ప్రాథమిక పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భరత్ కుమార్ అన్నారు. శనివారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూలమాలవేసి విద్యార్థులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక కార్యకర్త అని కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని నిన్నజాతులను నిప్పుకణాలుగా చేసినట్టి ధైర్యం పూలేదని. కొనియాడారు. స్త్రీలు శూద్రులు పై చదువుల కోసం దీక్షను పూనిన మార్గదర్శి అని తన భార్యను చదువుల తల్లిగా మొదటి ఉపాధ్యాయునిగా మార్చిన ఘనత పూలేకే చెందుతుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, రజిత విద్యార్థులు పాల్గొన్నారు పలు సంస్కృతి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# పాల్వంచ కేటీపీఎస్ ధర్నాలో పాల్గొన్న భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : పాల్వంచలోని కేటీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్ పాల్గొని మాట్లాడుతూ... మా యొక్క ఆర్టిజన్ సమస్యలు ఆరు నెరవేరేవరకు ఈ యొక్క సమ్మెను విరమించే లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మ్యానిఫెస్టోలో పెట్టిన మా యొక్క డిమాండ్ నెరవేర్చాలని అన్నారు. మా డిమాండ్స్ నెరవేర్చే వరకు సమ్మె బాటలోనే కొనసాగుతామని, అవసరమైతే, మా కుటుంబాలతోని రోడ్డు ఎక్కి, ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా కనికరించి డిమాండ్స్ నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కో కన్వీనర్, ఎడ్ల వెంకటేష్, టీజీ ఎస్పీడీసీఎల్, కంపెనీ కో కన్వీనర్, బొక్క పండరి రెడ్డి, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, బింగి శ్రీకాంత్ గౌడ్, బి.హరికృష్ణ, దేశ పాండే, బాలకృష్ణ, కూర విశ్వనాథ్, ఎండి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆత్రం సుగుణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్ తో కలిసి సుగుణ జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబాపూలే సామాజిక సమానత్వం కోసం చేసిన సేవలు తరతరాలకు ఆదర్శమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే : సర్పంచ్ కోయ మధు

**ఆశయ సాధనలో భాగస్వామ్యంకై సామూహిక ప్రతిజ్ఞ**



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆధునిక యుగ సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే అని రాజపేట సర్పంచి కోయ మధు అన్నారు. శనివారం రాజపేట మండల కేంద్రంలోని నవభారత్ కాలనీ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నవభారత యూత్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆశయా సాధనలో భాగస్వామ్యం అవుతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, గౌటె లక్ష్మణ్, కోయ ప్రభాకర్, కోయ ఉపేందర్, రవి, కనకయ్య, చింతల దాస్, రాజపేట ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు, నవభారత యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సభ్యులు నంగునూరుసోమయ్య ఆధ్వర్యంలో ర్యాలీలో రాజపేట సభ్యులు

## సోమయ్య ఆధ్వర్యంలో పాల్గొన్న పలువురికి చేనేత శాలువాలతో సత్కారం




హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ కమిటీ సభ్యులు నంగునూరు సోమయ్య ఆధ్వర్యంలో భువనగిరిలో శనివారం జరిగిన భారీ ప్రదర్శన ర్యాలీలో రాజపేట కు చెందిన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంగునూరు సోమయ్య కార్యక్రమ వివరాలను రాజపేట జర్నలిస్టులకు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాలికలో భాగంగా శనివారం భువనగిరి సాయిబాబా టెంపుల్ నుండి ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ కార్యక్రమం జరిగిందన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ (ఎ డి సి ) వి. రవికుమార్, నోడల్ అధికారి, డి ఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్, తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో డీస్పీ ఈగల్ టీం సైదులు, జి జి హెచ్ ఆర్.యం.వో కిరణ్, వివేకానంద ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ హేమమాలిని, యాదాద్రి జిల్లా కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు తిరందాస్ ధనుంజయ, జిల్లా సెక్రెటరీ, కుక్కుట భాస్కర్, జిల్లా ట్రెజరర్ కొండూరు భాస్కర్, యాదాద్రి జిల్లా వివిధ




మండలాల కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు దాదాపు 300 మంది ఈ ర్యాలీ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. వివేకానంద కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థి విద్యార్థులు సామాజిక కార్యకర్తలు దాదాపు వెయ్యి మంది సభ్యులతో ర్యాలీ కార్యక్రమం జరిగిందని నంగునూరు సోమయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురి ప్రముఖులకు నంగునూరు సోమయ్య ఆధ్వర్యంలో చేనేత శాలువాలతో సత్కారం జరిగింది.

# ప్రమాదాల నివారణ మన చేతుల్లోనే : సీఐ మాదాసు శంకర్ గౌడ్

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రమాదాల నివారణ మన చేతుల్లోనే ఉందని సీఐ మాదాసు శంకర్ గౌడ్ రోడ్డు భద్రత కార్యక్రమాల షెడ్యూల్ వివరణ సందర్భంగా తెలిపారు. సంబంధిత కరపత్రాలను ప్రజాప్రతినిధులకు అందజేసిన సందర్భంగా ఈ నెల 13వ తేదీ నుండి 18 వ తేదీ వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాలను వివరించారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రోడ్డు భద్రత కార్యక్రమం
(13-04-2026 నుండి 18-04-2026 వరకు )
రాజపేట పోలీస్ స్టేషన్
డే - 1 : 13 వ, తేదీ.....
గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయడం (8-9 మంది సభ్యులు, సర్పంచ్ నాయకత్వంలో),ఉపాధ్యాయులు, డాక్టర్లు, అంగన్వాడీ/ ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు సభ్యులుగా ఉండాలి.
సభ్యులు రోడ్డు భద్రత ప్రమాణం చేయాలి.
గ్రామంలో రోడ్డ సమస్యలు పరిష్కరించడం:
గుంతలు పూడ్చడం, తెరిచి ఉన్న బావులు మూయించడం, రోడ్ల పక్కనున్న పొదలు తొలగించడం
రోడ్డు భద్రతపై అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయడం.
డే -2 (14-04-2026) :
అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాలు పాటించాలి అని ప్రమాణం చేయించడం.
ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, డ్రైవర్ సంఘాలు, ఎన్జీఓలు పాల్గొనడం.
ప్రమాదాలు ఎక్కువగా జరిగే రెండు జంక్షన్లు గుర్తించడం.
జీబ్రా క్రాసింగ్స్, లేన్ మార్కింగ్స్ తిరిగి పూయించడం.
ట్రాఫిక్ సిగ్నల్స్, బోర్డుల స్పష్టత పెంచడం.
ప్రమాద ప్రాంతాలు (బ్లాక్ స్పాట్స్) గుర్తించడం.
రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, లైటింగ్ వంటి చర్యలు చేపట్టడం.
డే -3 (15-04-2026)- పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం
-పిల్లలకు అవగాహన కార్యక్రమాలు: సురక్షితంగా రోడ్డు దాటడం, స్కూల్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.
-హెల్మెట్ వాడకం, సీటుబెల్ట్ వాడకం, స్కూల్ బస్సు ఎక్కడం / దిగడం విధానం, హెల్మెట్ వాడకం, ట్రిపుల్ రైడింగ్ నివారణపై అవగాహన.
విద్యార్థులు, పోలీసులు, వాలంటీర్లతో హ్యూమన్ చైన్.
కాలనీల్లో అవగాహన ప్రకటనలు.
పిల్లలు తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం.
డే -4 (16-04-2026) - సోషల్ మీడియా అవగాహన కార్యక్రమం
అధికారులు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకాన్ని ప్రోత్సహించడం.
వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో ప్రచారం.
ప్రభుత్వ/ ప్రైవేట్ ఆసుపత్రులు, ఎన్జీఓలతో సహకారం.
ఆటో, బస్, టాక్సీ, స్కూల్ బస్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి
డ్రైవర్ల కంటి చూపు పరీక్ష.
డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ చెక్.
ఓవర్ లోడింగ్ మరియు ప్రమాదకర డ్రైవింగ్ పై తనిఖీ.
డే -5 (17-04-2026)
రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ.
పోలీసులు, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లు పాల్గొనడం.
ఫస్ట్ ఎయిడ్ మరియు బాధితులను సురక్షితంగా తరలించడం నేర్పడం.
ప్రమాదంలో మొదటి గంట (గోల్డెన్ హవర్ ) ప్రాముఖ్యత వివరించడం.
100 / 112 ఎమర్జెన్సీ కాల్స్ విశ్లేషణ.
డే -6 (18-04-2026) :
. ట్రాఫిక్ ఉల్లంఘన చేసిన వారిని జరిమానా కాకుండా కౌన్సెలింగ్ చేయడం.
హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, ఓవర్ స్పీడింగ్ ప్రమాదాలు వివరించడం.
రోడ్లపై స్పీడ్ లిమిట్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు.
అదనపు కార్యక్రమాలు:
స్కూల్ బస్సుల తనిఖీలు (స్పీడ్ గవర్నర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రైవర్ లైసెన్స్).
బస్ మరియు ఆటో డ్రైవర్లకు అవగాహన సమావేశాలు.
స్కూల్ పరిసరాల్లో:స్కూల్ జోన్ మార్కింగ్స్
జీబ్రా క్రాసింగ్స్
స్పీడ్ లిమిట్ బోర్డులు.... కార్యక్రమాలు చేపట్టాల్సిన వివరాలను సీఐ కి తెలిపి అనుమానాలను నివృత్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలి : సిఐ. మాదాసు శంకర్ గౌడ్

**విజయవంతం చేస్తామంటూ సామూహికంగా హామీ ఇచ్చిన ప్రతినిధులు.......**
**అద్భుత కార్యక్రమంలో భాగస్వాములు చేస్తున్నందుకు సీఐ కి సత్కారం ........**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రోడ్డు భద్రత కార్యక్రమాలు భాగస్వాములై విజయవంతం చేయాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ తెలిపారు. శనివారం రాజపేట లోని ఎన్.కె. ఫంక్షన్ హాల్ లో రాజపేట మండలంలోని సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రత్యేక సమావేశం ఎస్ఐ వై. లింగారెడ్డి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13వ, తేదీ నుండి 18 వ తేదీ వరకు ఆరు రోజులపాటు జరిగే "అరైవ్ – అలైవ్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్ కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ప్రజాప్రతినిధులకు అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అద్భుత కార్యక్రమం లో భాగస్వామ్యం చేస్తున్నందుకు కృతజ్ఞతగా సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్సై వై. లింగారెడ్డి లకు ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించారు. ఆరు రోజులపాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలను సిఐ శంకర్ గౌడ్ స్పష్టంగా వివరించారు. 13వ, తేదీన సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించాలని, సర్పంచ్ నాయకత్వంలో 9 మంది సభ్యులతో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని సీఐ తెలిపారు. 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహాల వద్ద ప్రమాణం, రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలని, 15వ తేదీ చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే నిర్వహించి నాలుగేళ్ల పైబడిన పిల్లలకు కూడా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరింపజేయడంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, 16వ తేదీ సోషల్ మీడియా అవగాహన కార్యక్రమం చేపట్టాలని, ఉద్యోగులందరూ హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, 17న గోల్డెన్ అవర్



ట్రైనింగ్, ప్రమాద క్షతగాత్రులను ఆసుపత్రి తరలించడంపై శిక్షణ ఇవ్వాలని, 18న, కౌన్సిలింగ్ డే ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. అదనంగా స్కూల్ బస్సుల తనిఖీలు బస్ ఆటో డ్రైవర్ల కు అవగాహన స్కూల్ పరిసర ప్రాంతాల్లో జీబ్రా క్రాసింగ్ స్పీడ్ లిమిట్ బోర్డులు స్కూల్ జోన్ మార్కింగ్ విషయాల్లో చర్యలు తీసుకోవాలని సిఐ శంకర్ గౌడ్ తెలిపారు. రాజపేట ఎస్ఐ లింగారెడ్డి, ఏఎస్ఐలు పోలీసులు రాజపేట మండలంలోని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు పలువురు పెద్దలు జర్నలిస్టులు పాల్గొన్నారు.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.